క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి రూ. 46 వేల వితరణ



విరాళం అందజేస్తున్న నారాయణరావు

మందస: మందస పట్టణానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు వాయలపల్లి నారాయణరావు ఔదార్యాన్ని చాటుకున్నారు. వాసుదేవ ఆలయానికి 46,116 రూపాయలను సమకూర్చారు. ఆలయ అభివృద్ధికి బంధుమిత్రుల సహకారంతో సేకరించిన ఈ మొత్తాన్ని ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులకు బుధవారం అందజేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

టెక్కలి రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం చిన్న నారాయణపురం గ్రామంలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని మాపక కేంద్రం అధికారి కె మధుసూదనరావు ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవో కె.గొల్ల, కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

మఠం సరియాపల్లిలో నేత్ర వైద్య శిబిరం

కంచిలి: మండలంలోని మఠం సరియాపల్లి గ్రామంలో ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో హెల్ప్ ఏజ్ ఇండియా (ఎస్ఆర్ఎఫ్) సౌజన్యంతో బుధవారం ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. 63 మందికి వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. వీరిలో పది మందికి మందులు ఇవ్వగా, 12 మందికి కళ్లద్దాలు, 15 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు కొణపల విజయలక్ష్మి, స్థానిక ఏఎన్ఎం, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

శివాలయం పునర్ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

కవిటి: ఆర్.బైరిపురంలోని శివాలయం పునర్ నిర్మాణానికి రూ. 20 లక్షల సీజీఎఫ్ నిధులు మంజూరు కావడం అభినందనీయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి పునర్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పార్టీ మండల కన్వీనర్ కడియాలప్రకాష్, దేవరాజ్‌సాహూ, జల్లు యుగంధర్, వై.అశోక్, స్థానిక నేతలు ఆనందరావు, నీలయ్య, వైకుంఠరావు, సత్యం ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

వజ్రపుకొత్తూరు రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దామని మండల ప్రత్యేక ఆహ్వానితుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. బైపల్లిలో బుధవారం రాత్రి ఎన్నికలకు'సిద్ధం'సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజును రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు. బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు డొంక విద్యాసాగర్, ఇరోతు హేమంత్, దువ్వాడ ఉమామహేశ్వరరావు ఉన్నారు.

చేయూత లబ్ధిదారులకు అవగాహన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ సూదికొండ సచివాలయం పరిధి 19వ వార్డులో వైస్సార్ చేయూత లబ్ధిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. చేయూత నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 20వ వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనందరావు, కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. బారువ మేజర్ పంచాయతీలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి వలంటీర్లను దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్ మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో వలంటీర్ వ్యవస్థ లేక పోయి ఉంటే చాలా ఇబ్బందులు ఎదురై ఉండేవన్నారు. ఆ సమయంలో వలంటీర్లు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. వలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు తామాడ పద్మావతి, మద్ది సునీత, నాయకులు పెద్దింటి రాజేశ్వరరావు, అమర లోకనాథం, బుజ్జి పాల్గొన్నారు.

కొబ్బరి, జీడి బోర్డుల ఏర్పాటుకు విజ్ఞప్తి



మాట్లాడుతున్న వెంకటరమణ

కంచిలి: కొబ్బరి, జీడి బోర్డులను ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దాకరాపల్లి గ్రామంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘ కార్యాలయంలో కంచిలి, సోంపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోవిస్తారంగా సాగుచేస్తున్న కొబ్బరి, జీడి పంటలకు మద్దతు ధరలు లభించడం లేదని వాపోయారు. జీడికి 80 కిలోల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని, రైతుల చేతికి పంట వచ్చిన సమయంలో విదేశాల నుంచి జీడి దిగుమతిని ఆపాలని, ఆర్‌బీకే ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కంచిలిలో కొబ్బరి ఆధారిత పీచు పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, వంశధార సాగునీటిని ఇచ్ఛాపురం వరకు తరలించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాలిన నారాయణస్వామి, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి పి.అరెలమ్మ, నాయకులు లోకనాథం, గస్య దీనబంధు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: లండారిపుట్టుగ పంచాయతీ శావసానపుట్టుగలో ఉపాధి హామీ పథకం పనులను ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం ప్రారంభించారు. రూ.8 లక్షలతో వేతనదారులకు ప్రయోజనం కలిగే విధంగా పనులు చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ



పరామర్శలో కృష్ణదాస్, శ్రీనివాస్

సంతబొమ్మాళి: బోరుభద్ర గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దపు కృష్ణారావు, రమణమూర్తిల మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబసభ్యులను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌లు బుధవారం పరామర్శించారు. వారి వెంట నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, పొందల రామకృష్ణ, నక్క భీమారావు, పరపటి శ్రీనివాస్, మార్పు నాగభూషణరావు, పంగ రామయ్య ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

మందస: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ అన్నారు. కొత్తపల్లి పంచాయతీలో శ్మశాన వాటిక, సామాజిక భవనం, సీసీరోడ్లు నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించి గ్రామాల్లో సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సర్పంచ్ సేనాపతి దివ్య, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు సార్ల ఢిల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ చింతాడ గణపతి, కోఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ దివాకర్‌పాణిగ్రాహి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ పైల నారాయణరావు, నాయకులు కర్రి వెంకటరావు, మార్పు కృష్ణమూర్తి, డి.వైకుంఠరావు, తెప్ప రవికుమార్, సేనాపతి ప్రకాశరావు, ఈశ్వరరావు, బమ్మిడి కృష్ణారావు పాల్గొన్నారు.

మహిళల ప్రచార ర్యాలీ



మాకన్నపల్లిలో ప్రచారం చేస్తున్న మహిళలు

పలాస: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ద్దానం గ్రామాలైన మాకన్నపల్లి, బొడ్డపాడు, మామిడిపల్లి, మర్రిపాడు, నీలావతి తదితర గ్రామాల్లో మహిళలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. గురువారం ఉదయం పది గంటలకు మామిడిపల్లిలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సభ నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.క్రిష్ణవేణి, పి.కుసుమ చెప్పారు. ప్రధాన వక్తలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, అరుణోదయ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ పాల్గొంటారన్నారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుత్తుం హేమక్క, ఇందిర, సీతమ్మ, నీలవేణి, రాజమ్మ, సుజాత, జానకమ్మ, పలు ప్రజాసంఘాల నాయకులు గొరకల బాలక్రిష్ణ, జె.అప్పయ్య, ఆర్.మాధవరావు, జగన్ ఉన్నారు.

నేడు టిడ్కో ఇళ్లు పంపిణీ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి కోసంగిపురం కూడలి వద్ద ప్రభుత్వం కట్టించి పూర్తి చేసిన ఏపీ టిడ్కో ఇళ్లను గురువారం మధ్యాహ్నం నిర్వహించే కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

నేడు జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌కు భూమిపూజ

పలాస మండలం బొడ్డపాడు పంచాయతీ రెవెన్యూ పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నటువంటి ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ (ఎంఐజీ)కు గురువారం సాయంత్రం మంత్రి సీదిరి అప్పలరాజు భూమిపూజ చేస్తారని మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ చెప్పారు.

అతిథిగృహ భవనం ప్రారంభం



భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ విజయ

కవిటి: ఆర్.బైరిపురం గ్రామంలో కళావేదికకు అనుసంధానంగా నిర్మించి సగం పనులు చేసి గతంలో ఆపేశారు. ఇప్పుడు జెడ్పీ నిధులు రూ. మూడు లక్షలతో వీటిని పూర్తి చేశారు. దీంతో అతిథిగృహం భవనం, గ్రీన్‌రూంలను జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, పార్టీ స్థానిక నేతలు పి.రమాదేవి, పి.జగదీశ్వరి, దేవరాజ్‌సాహు, వై.నీలయ్య, తిరుపతిరావు, ఆనందరావు, వెకుంఠరావు, సత్యం పాల్గొన్నారు.

సంక్షేమమే సీఎం జగన్ ఆశయం

సోంపేట: అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. గొల్లగండి సచివాలయం పరిధిలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్,పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో బూత్ కమిటీల ఏర్పాటు



బూత్ కమిటీ ఎన్నికలో ప్రకాష్ తదితరులు

కవిటి: వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీలను గృహసారథులు, జేసీఎస్ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్ అన్నారు. బెజ్జిపుట్టుగ సచివాలయం పెద్దకర్రివానిపాలెంలో బూత్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ సూచించిన విధివిధానాల మేరకు కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, పీఎం తిలక్, ఎన్ని అశోక్ ఉన్నారు.

'వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు'



సమావేశమైన దళిత ఐక్యవేదిక సభ్యులు

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో తమ మద్దతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకేనని టెక్కలి నియోజకవర్గ దళిత ఐక్యవేదిక సభ్యులు చింతాడ చిన్నారావు, కాల్ల సంజీవరావు, చుక్క లోకేష్, తోట సింహాచలం, దండాసి సింహాచలం స్పష్టం చేశారు. కోటబొమ్మాళిలో బుధవారం వారు సమావేశమై 'దళితుల ఐక్యత-ఎన్నికలకు మద్దతు' కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల్లోని దళితులంతా ఏకమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మద్దతు పలకాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం



మాట్లాడుతున్న ఉమారాణి

కంచిలి: ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమని మండల మహిళా సమాఖ్య ఏపీఎం పి.ఉమారాణి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం విషయమై రైతు సాధికార, పేదరిక నిర్మూలన, శ్రీనిధి సంస్థల మధ్య ఒప్పందం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమిని బాగు చేయడం, వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించడం సులభతరంగా మారుతుందని అన్నారు. సమావేశంలో మండల యాంకర్ టి.శివానందం, ఐసీఆర్‌పీ కామరాజు, వీవో అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి

కోటబొమ్మాళి: మేలు చేసిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. కురుడు పంచాయతీ చౌదరికొత్తూరు గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ బాడాన మురళీ, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు బుధవారం ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్పంచ్ నేతింటి కోతి చిన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు చుక్క లోకేష్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, నాయకులు రొక్కం సూర్యప్రకాష్, సుంకరి జనార్దన, రెడ్డి లక్ష్మణ, రాంపాత్రుని శివారెడ్డి, బమ్మిడి శ్రీనివాస్, సింగూరు నారాయణరావు, హనుమంతు దాలయ్య, ఎ.సురేష్ పాల్గొన్నారు.

మంత్రి సొంత నిధులతో బోరు ఏర్పాటు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 26వ వార్డు పంచాయతీ ఆఫీస్ వీధిలో మంత్రి సీదిరి అప్పలరాజు తన సొంత నిధులతో బోరింగును ఏర్పాటు చేయించారు. ఈ వీధిలో సుమారు వంద ఇళ్లు ఉన్నాయి. అయితే నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది పడేవారు. సమస్యను మంత్రి అప్పలరాజుకు విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన సొంత నిధులు రూ. ఐదు లక్షలు కేటాయించారు. బోరు ఏర్పాటు పనులను 26వ వార్డు ఇన్‌చార్జి తంగుడు కనకరాజు బుధవారం ప్రారంభించారు.

వైఎస్సార్ విగ్రహావిష్కరణ



వైఎస్సార్ విగ్రహావిష్కరణలో నాయకులు

సంతబొమ్మాళి: మండలంలోని రుంకు హనుమంతుపురంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ బుధవారం విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వైఎస్సార్ కృషి మరువలేమన్నారు. తండ్రి అడుగుజాడల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జీరు బాబూరావు, నాయకులు ఎన్ని మన్మథరావు, పిలక రవికుమార్, మార్పు నాగభూషణరావు, నక్క భీమారావు, పొందల రామకృష్ణ ఉన్నారు.

రహదారుల అభివృద్ధే ధ్యేయం



చైర్‌పర్సన్ విజయకు స్వాగతం పలుకుతున్న గొల్లగండి గ్రామస్తులు

సోంపేట: రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గొల్లగండి పంచాయతీ నుంచి బారువ వరకు రూ. 1.75 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న తారు రోడ్డు పనులకు మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌కుతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

గొల్లగండి పంచాయతీ చేపల గొల్లగండి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎంపీపీ నిమ్మన దాస్‌తో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ప్రారంభించారు. కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, గొల్లగండి సర్పంచ్ నాగం భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

'సిద్ధం' కిట్ల అందజేత



'సిద్ధం' కిట్లతో సాయిరాజ్, నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం, ఎన్నికల ప్రచారానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ నాయకులు అన్నారు. కవిటి మండలం బల్లిపుట్టుగలోని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ స్వగృహంలో ఆయన చేతుల మీదుగా 'సిద్ధం' కిట్లను అందుకున్నారు. నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రాంపత్ని చిట్టిబాబు, ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీ, బుద్దాన శ్రీకృష్ణ, కౌన్సిలర్ సగ్గు ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ సుమన్ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి



సిబ్బందికి సూచనలిస్తున్న కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్

ఇచ్ఛాపురం: గర్భిణులకు విధిగా హెచ్‌ఐవీతోపాటు ఆరోగ్య పరీక్షలు విధిగా చేయాలని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ) స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సీహెచ్‌సీ సిబ్బందికి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఐసీటీసీని..అందులోని రికార్డులను పరిశీలించారు. హెచ్‌ఐవీ సోకిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు మందులను సక్రమంగా వాడే విధానాన్ని వివరించాలని సూచించారు. టీబీ వ్యాధిగ్రస్తులపై సున్నితంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ప్రివెన్సెన్ యూనిట్ ట్రక్కర్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించారు. సీహెచ్‌సీ వైద్యాధికారి పి.దేవేంద్రరెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ బి.రాజశేఖర్, జిల్లా కోఆర్డినేటర్ అమ్మినాయుడు, సిబ్బంది నాగభూషణం, మాధవరావు ఉన్నారు.

గోకర్ణపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

కంచిలి: మండలంలోని గోకర్ణపురం సచివాలయం ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి భరోసాను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. రోగులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు పాల్గొన్నారు.

తులసిగాంలో..

ఇచ్ఛాపురం రూరల్: తులసిగాంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ రోకళ్ల పార్వతి, ఎంపీటీసీ సభ్యురాలు మరడ కుమారి ప్రారంభించారు. ఈదుపురం వైద్యాధికారి డాక్టర్ రమ్యారెడ్డి ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు చేశారు. రక్త నమూనాలు సేకరించి మందులు అందజేశారు. ఇప్పటికే వరుసగా రెండు సార్లు తమ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరం చాలామందికి మందికి ఉపయోగపడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గడప గడపకు నిధులతో అభివృద్ధి



కార్యక్రమంలో చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేసిన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ద్వారా పలు పనులు పూర్తిచేసే అవకాశం లభిస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు.బుధవారం ఆర్.బైరిపురంలో నిర్వహించిన బహిరంగసభలో ఆమె మాట్లాడారు. గడప గడపకు నిధులు రూ.10 లక్షలతో కళావేదిక పనులకు ఈ సందర్భంగా ఆమె శంకుస్థాపన చేశారు. అలాగే ఉపాధి నిధులు రూ.2.5 లక్షలతో సీసీ రోడ్డు పనుల్ని ప్రారంభించారు. రూ.8 లక్షల వ్యయంతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, ఉప్పాడ నారాయణమ్మ, పి.ఎం.తిలక్, దేవరాజు సాహు, వై.నీలయ్య, వై.అశోక్, సనపల శ్రీనివాస్, ఆనందరావు, వైకుంఠరావు, తిరుపతిరావు, సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

కంచిలి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక డాక్టర్ అంబేడ్కర్ గురుకుల ప్రిన్సిపాల్ బమ్మిడి అప్పారావు అన్నారు. మండల కేంద్రం కంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సీతారాంనాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఫేర్‌వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు విద్యార్థుల భవిష్యత్ కోసం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

టెక్కలి: ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టెక్కలి డివిజనల్ గణాంకాధికారి పీసీ నందా, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వి.శంకరరావు సూచించారు. ఓటు వినియోగంపై బుధవారం స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవీఎం మెషిన్లతో ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీఓ బలరాం, వి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.